బీరప్ప, కురుమ కుల చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ

బంజారాహిల్స్: బీరప్ప, కురుమ కుల చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం వ్యవస్థాపకుడు ముత్త సంపత్‌కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షుడు రమేశ్‌కురుమ, కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ తదితరుల సమక్షంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంచార వర్గానికి చెందిన కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీ తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపాలని డిమాండ్ చేశారు.దాదాపు 11 డిమాండ్ల సాధనకు కలసికట్టుగా పోరాడాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో కురుమ సంఘాల నాయకులు శ్యాంకురుమ, రవి కుమార్, ఎగ్గే మహేందర్, బెల్లం మాధవి, వంశీ కురుమ, పాండు, నర్రి స్వామి, శ్రీనివాస్, తెలంగాణ ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మయ్య ఒగ్గు, పృథ్వీరాజ్‌యాదవ్, విఠల్, బీరప్ప పుస్తక రచయిత నాగేశ్వర పాల్గొన్నారు.

దసరాలోపు లెక్చరర్ల నియామకం పూర్తి చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఇంటర్మీడియట్ బోర్డు వ్యవస్థను ప్రగతిపథంలో నడిపించడంలో తాము సంపూర్ణ సహకారం అందిస్తామని మెరిట్‌రిఫికేషన్‌కు ఎంపికైన జూనియర్ లెక్చరర్ల అభ్యర్థులు ప్రకటించారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల కేంద్రంగా వారి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మెరిట్ లిస్టు వెరిఫికేషన్ జూనియర్ లెక్చరర్ల అభ్యర్థులు మాట్లాడుతూ.. 15 ఏళ్ల అనంతరం జూనియర్ లెక్చరర్ల నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీజీపీసీ చైర్మన్ మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా 1392 పోస్టులకు టీజీపీఎస్సీ ద్వారా నియామక ప్రక్రియ చేపట్టడాన్ని వారు అభినందించారు. పీజీ పూర్తిచేసి లెక్చరర్ల వెరిఫికేషన్‌కు ఎంపికై ఉన్న అభ్యర్థులు నియామకంలో జాప్యం ఫలితంగా పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యలు పూర్తి చేశారని వారు చెప్పారు. నియామక ప్రక్రియను ఈ దసరాలోపు ఫైనల్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుదాఘాతంతో ఆవులు మృతి



దుండిగల్: మేతకు వెళ్లిన ఆవులు తెగిన విద్యుత్ తీగల కారణంగా విద్యుదాఘాతానికి గురైన మృతి చెందాయి. ఈ సంఘటన దుండిగల్ మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దుండిగల్ ప్రాంతానికి చెందిన విజయగోపాల్ రావుకు చెందిన మూడు ఆవులు మేత కోసం దుండిగల్‌లోని ఓ ప్రైవేటు వెంచర్‌కు వెళ్లాయి. అక్కడ విద్యుత్ వైర్లు తెగి పడడంతో విద్యుఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.1.5 లక్షల నష్టం జరిగినట్లు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పశువులు మృతి చెందినట్లు ఆరోపిస్తున్నారు.

క్రేన్‌లు నిలబెడతాం.. మ్యాన్‌హోళ్లు ధ్వంసం చేస్తాం



రంగారెడ్డినగర్ బస్టాప్ నుంచి సంజయ్‌గాంధీనగర్ రోడ్డు మార్గంలో నిలుపుతున్న భారీ క్రేన్‌లు



రంగారెడ్డినగర్: ప్రధాన రోడ్ల వెంబడి భారీ వాహనాల పార్కింగ్‌లతో లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులు శిథిలమవుతున్నాయి. కొన్ని నెలలుగా ఈ తతంగం కొనసాగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో తాత్సర్యం చేస్తున్నారు.. వివరాల్లోకి వెళితే.. సంజయ్‌గాంధీనగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు ఆరు నెలల క్రితం జలమండలి ఆధ్వర్యంలో రూ.25 లక్షలు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ లైన్‌లు వేశారు. అయితే క్రేన్‌లను రోడ్డు పక్కగా వరుసగా పార్కింగ్ చేయిస్తున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్లు ధ్వంసమయ్యాయి. ప్రతినిత్యం ఇదే రహదారి గుండా జలమండలి సిబ్బంది రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదు..

ప్రతిరోజు ఎనిమిది పైగానే క్రేన్‌ల పార్కింగ్..

రంగారెడ్డినగర్ బస్టాప్ నుంచి సంజయ్‌గాంధీనగర్‌కు వెళ్లేరోడ్డులో నెహ్రూనగర్‌కు చెందిన ఓ వ్యక్తికి చెందిన భారీ క్రేన్‌లను రోడ్డు పక్కగా నిలుపుతున్నారు. క్రేన్‌లను నిలిపే క్రమంలో, బయటకు తీసే సమయంలో భూగర్భ డ్రైనేజీ లైన్‌కు చెందిన మ్యాన్‌హోల్ మూతలు పగులుతున్నాయి. ఈ క్రమంలో పలు మ్యాన్‌హోళ్లు క్రేన్‌ల బరువుకు భూమిలోకి కుంగిపోయాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో కుంగిన డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుండి రోడ్లపైకి మురుగు పారుతోంది.

అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం..

క్రేన్‌లను నిలపడంతో ధ్వంసమైన డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల విషయమై సంజయ్‌గాంధీనగర్ వాసులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడంలేదని, దీంతో లక్షలాది రూపాయలు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేసినా సమస్య యదాతదంగా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.





మ్యాన్‌హోళ్ల మీదుగా నిలుపుతున్న క్రేన్‌లు
పలు చోట్ల ధ్వంసమైన భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు

రోడ్లపై నిలిపితే కఠిన చర్యలు..

గాంధీనగర్ పారిశ్రామికవాడను ఆనుకుని సంజయ్‌గాంధీనగర్‌కు వెళ్లే రోడ్డు మార్గంలో క్రేన్‌లను నిలుపుతున్న విషయమై సాక్షి జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ ను వివరణ కోరగా స్పందించారు. పారిశ్రామికవాడ ప్రాంతంలో కొన్ని నిర్దేశిత ప్రాంతాలను వాహనాల పార్కింగ్‌ను నిర్దేశించాం, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు చేపడతాం.

– జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు

ఓం గం గణపతయే నమో నమః



ప్రగతినగర్‌లో గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో కోలాటం ఆడుతున్న భక్తులు

గణేశ్ ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఆదివారం అన్నదానాలు కొనసాగాయి. గణనాథులకు విశేష పూజలు నిర్వహించి తదనంతరం నిమజ్జనాలకు సమీపంలోని చెరువులకు తరలించారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించిన కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– కుత్బుల్లాపూర్



సూరారం పరిధిలో గణేశ్ పూజల్లో పాల్గొన్న మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్..



రూ.46 వేలకు లడ్డూను దక్కించుకున్న రాచోటి సత్యనారాయణ, వర్ధ దంపతులు



జయరాంనగర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న బాలానగర్ ఏసీపీ హనుమంతరావు



బహదూర్‌పల్లి ప్రణవ్‌ప్లోరాలో గణనాథుడి వద్ద పూజల్లో పాల్గొన్న మహిళలు



ఎంఎన్ రెడ్డినగర్ ఫేజ్-1 సుచిత్రలో గణేశ్ నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు



గిరినగర్ రేషన్ దుకాణం సెంటర్‌లో అన్నదానం చేస్తున్న భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు జక్కి శివ, నేత నరేష్



ఎస్ఆర్‌నాయక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు



జీఎల్ఆర్‌కాలనీలోని జక్కాతి రెసిడెన్సీ గణేశ్ లడ్డు వేలంలో అపార్ట్‌మెంట్‌వాసులు



షాపూర్‌నగర్ హమాలీ అడ్డా వద్ద పూజల్లో జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్



ఆదిత్యగార్డెన్స్ పాండురంగ అపార్ట్‌మెంట్‌లో నిమజ్జన కార్యక్రమంలో భక్తులు



భగత్‌సింగ్‌నగర్‌లో..



నిజాంపేట్‌లో గణేశ్ పూజల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



వినాయక పూజల్లో పాల్గొన్న భౌరంపేట్ కౌన్సిలర్ సర్వారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, మల్లారెడ్డి, వివేకానంద్, కృష్ణారావు, లక్ష్మారెడ్డి

దుండిగల్: మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజలో ప్రముఖులు హాజరై గణనాథుడిని దర్శించుకున్నారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, నందికంటి శ్రీధర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు వారిని సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి హరీశ్‌రావును సత్కరిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

రంగ శ్రీనివాస్‌గౌడ్‌కు తెలుగు వెలుగు నంది పురస్కారం

రంగారెడ్డినగర్: బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగ శ్రీనివాస్‌గౌడ్‌కు తెలుగు వెలుగు నంది పురస్కారం లభించింది.. ఆదివారం విజయవాడలోని కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూఢిల్లీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్‌కు సంస్థ చైర్మన్ రాజుకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపీనాథ చార్యులు తెలుగు వెలుగు నంది పురస్కారాన్ని అందజేశారు.



పురస్కారం అందుకుంటున్న రంగ శ్రీనివాస్ గౌడ్

గణేశ్ లడ్డూ అ'ధర'హో..

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం జరిగిన లడ్డూ వేలంపాటల్లో రికార్డు స్థాయిలో పోటీపడి మరీ భక్తులు దక్కించుకున్నారు. నిజాంపేట్ టెంపుల్ బస్టాప్‌లో అచటెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన లడ్డూ వేలం పాటలో హరిప్రసాద్ రూ.4.16 లక్షలకు గణేశ్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, సీనియర్ నాయకులు కొలన్ సునీల్‌రెడ్డి, ఆవుల జగన్‌యాదవ్‌లు హాజరై లడ్డూను అందజేశారు.

– నిజాంపేట ప్రశాంతిహిల్స్‌లో జరిగిన వేలం పాటలో సత్యనారాయణ, నాగరాజు లు రూ. 6.60 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు.

◆ బాచుపల్లి రెసినా స్పైక్స్‌లో కొలను వివాన్‌రెడ్డి రూ.6,08,500లకు, ప్రగతినగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేలం పాటలో జి.గౌతంరెడ్డి రూ.5.90 లక్షలకు, బాచుపల్లి పూజితా ఎన్‌క్లేవ్‌లో జరిగిన వేలంపాటలో కొల్లి మాధవి,రవీంద్ర దంపతులు రూ.5,11,111లకు, బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీలో నారాయణగౌడ్ రూ. 1.35 లక్షలకు, నిజాంపేట భండారీ లేఅవుట్ కాలనీలో కె.రాజశేఖర్) రూ.1.05 లక్షలకు, బాచుపల్లి నిర్మాణ్‌క్రాస్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన లడ్డూ వేలం పాటలో నరేంద్రరెడ్డి, అనురాగ్, శ్రీను, వెంకట్, అభిషేక్‌లు రూ.2,11,116 లకు గణేశ్ లడ్డూను సొంతం చేసుకున్నారు.



మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మరక్షణ



సుభాష్‌నగర్: మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందని దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ అన్నారు. ఆదివారం బహదూర్‌పల్లిలో వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బెల్ట్ పోటీలు జరిగాయి. సంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల నుంచి 250 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సత్యనారాయణ సర్టిఫికెట్లు, బెల్ట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ పోచయ్య, చీఫ్ ఎగ్జామినర్ అండ్ బాక్సింగ్ ఇంటర్నేషనల్ రెఫ్రీ, గ్రాండ్ మాస్టర్లు మల్లేష్, నాగరాజు, తార, మురళీ, షాదుల్లా, విష్ణు, రాజు, హరిప్రసాద్, మహేష్‌గౌడ్ రీషిత, సుప్రియ, వెన్నెల, వర్షిత తదితరులు పాల్గొన్నారు.

స్పృహ తప్పి.. చికిత్స పొందుతూ మృతి

సుభాష్‌నగర్: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఓ మహిళ మృతి చెందింది. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం కాలనీకి చెందిన హుస్సేన్ భార్య బీబీ బేగం (40) కొద్ది రోజులక్రితం గాంధీ ఆస్పత్రి ఆవరణలో అనారోగ్యంతో స్పృహ తప్పి పడిపోయింది. దీంతో గాంధీ ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది బీబీ బేగంను ఆస్పత్రిలో చేర్పించి సూరారం పోలీసులకు సమాచారం అందించారు. చికిత్స పొందుతున్న మహిళ రెండు రోజుల క్రితం మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరామర్శ




రంగారెడ్డినగర్: తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జల్దా రాఘవులను పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాఘవుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

ప్రమాణస్వీకారోత్సవానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌కు తరలి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కుత్బుల్లాపూర్: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ కార్ల ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ రాముగౌడ్, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, నాయకులు జహంగీర్, కూన రఘుగౌడ్, చౌద శ్రీనివాస్, చాంద్ పాషా, మోతే శ్రీనివాస్‌యాదవ్, నాగిళ్ల శ్రీనివాస్, రమేష్ మంజుల్కర్, విజయ్ గుప్తా, మణికంత, వీరేందర్ గుప్తా, సుమన్, నవీన్‌రెడ్డి, చోటు తదితరులు గాంధీభవన్‌కు తరలివెళ్లారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220366
9912348029